క్లుప్తంగా

చేబ్రోలు ఎస్సైగా సూర్యభగవాన్

ఉంగుటూరు: చేబ్రోలు ఎస్సైగా మామిడాల సూర్యభగవాన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన జగ్గయ్యపేట నుంచి ఇక్కడికి వచ్చారు. ఇంతకు ముందు నిడదవోలు, టీపీ గూడెం, పెరవలి, కొయ్యలగూడెం, నిడదవోలు, డి.తిరుమలలో ఎస్సైగా సూర్యభగవాన్ పనిచేశారు. సూర్యభగవాన్‌కు స్థానిక పోలీసులు స్వాగతం పలికారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ఉంగుటూరు: విజయవాడ వరద బాధితులకు కైకరం గ్రామం నుంచి కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు ఇతర ఆహార పొట్లాలు ప్రత్యేక వాహనంలో విజయవాడ బుధవారం పంపించారు. రూ.3.30 లక్షల వ్యయంతో ఆహార పొట్లాలు, ప్రత్యేక లారీలో పంపారు. 2 టన్నుల బియ్యం, 2 టన్నుల కూరగాయలు, టన్ను ఉప్మా రవ్వ, టన్ను చపాతీ పిండి, టన్ను బత్తాకాయలు, తాగునీటి సీసాలు, తదితర ఆహార పదార్థాలను ప్రత్యేక లారీలో పంపించారు. జనసేన నాయకులు కోనా శ్రీనివాసరావు, వెజ్జు సుబ్బారావు, కోనా హనుమాన్ ఆధ్వర్యంలో వీటిని పంపించారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

దెందులూరు: ప్రభుత్వ మద్యం షాపులో కొనుగోలు చేసి వాటిని అక్రమంగా అధిక ధరలకు అక్రమంగా విక్రయిస్తున్న తాతపూడి రాజేష్‌ను బుధవారం అదుపులోకి తీసుకున్నామని దెందులూరు ఎస్సై కే.స్వామి తెలిపారు. 180 మిల్లీ మీటర్ల మద్యం బాటిళ్లు 40, 189 మిల్లీమీటర్లు మద్యం బాటిళ్లు 10 స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వాటి విలువ రూ.6,700 ఉంటుందని ఎస్సై వివరించారు.

కొవ్వలిలో పౌష్టికాహార వారోత్సవాలు



కొవ్వలిపౌష్టికాహార వారోత్సవాల్లో మాట్లాడుతున్న కేవీఎల్ఎన్ పద్మావతి

దెందులూరు: పౌష్టికాహారంపై అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది విస్తృతంగా అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ జిల్లా పీడీ పద్మావతి అన్నారు. బుధవారం కొవ్వలిలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్టు పీడీ తెలిపారు. కార్యక్రమంలో సీడీపీఓ కే.విజయలక్ష్మి, అదనపు సీడీపీఓ రాజశేఖర్, సెక్టార్ సూపర్‌వైజర్ కే.శ్రీదేవి, వైద్యసిబ్బంది ఉన్నారు.

తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలుడు

ఏలూరు టౌన్: ఏలూరు మినీబైపాస్ రోడ్డులో తప్పిపోయిన మూడేళ్ల బాలుడ్ని అర్ధగంటలోనే తల్లిదండ్రుల చెంతకు చేర్చారు ఏలూరు త్రీటౌన్ పోలీసులు. ఏలూరు వన్‌టౌన్ ప్రాంతానికి చెందిన పోసుపల్లి రాజు కుమారుడు చిన్నారి హర్ష ఆడుకుంటూ తన ఇంటి నుంచి తప్పిపోయాడు. మినీబైపాస్ రోడ్డులో బుధవారం ఉదయం 11.30 గంటల సమయంలో కనిపించటంతో కొందరు వ్యక్తులు త్రీటౌన్ సీఐ కోటేశ్వరరావుకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఆయన మహిళా కానిస్టేబుల్ సుజాతను పంపారు. బాలుడ్ని స్టేషన్‌కు తీసుకురావటంతోపాటు, తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి వారికి బాలుడ్ని అప్పగించారు.

వరద బాధితులకు ఆపన్న హస్తం

- కదలిన స్వచ్ఛంద సేవా సంస్థలు
- విజయవాడకు ఆహారం, వాటర్ ప్యాకెట్లు తరలింపు
- ఉంగుటూరు, దెందులూరు నియోజకవర్గాల ప్రజల దాతృత్వం



పూళ్ల నుంచి ఓ వాహనంలో బిర్యానీ ప్యాకెట్లు తరలిస్తున్న దృశ్యం



గుండుగొలను నుంచి వాటర్ బాటిళ్లను విజయవాడకు తరలిస్తున్న దాత



వరద బాధితులకు పులిహోర సిద్ధం చేస్తున్న నర్సింగ్ కళాశాల విద్యార్థులు



విజయవాడ బాధితుల కోసం వాటర్ బాటిళ్లు పంపిస్తున్న రామదండు సభ్యులు

భీమడోలు: విజయవాడలోని వరద ముంపు ప్రాంత బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు కదిలాయి. విజయవాడలోని సింగ్‌నగర్, పాత, కొత్త రాజరాజేశ్వరి ఏరియాల్లో ప్రాంతాల్లోని బాధిత ప్రజలు ఇంకా కష్టాలను ఎదుర్కొంటున్నాయి. ఇంకా శివారు కాలనీల్లో వాటర్, ఆహార పదార్థాలు అందని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో పూళ్ల, ఎంఎంపురం గ్రామాలకు చెందిన ఆర్యవైశ్య సంఘాల ఆర్థిక సాయంతో బుధవారం పూళ్ల వర్తక సంఘం కల్యాణ మండపంలో బిర్యానీని తయారు చేయించి వాటిని ప్రత్యేకంగా ప్యాకెట్లుగా సిద్ధం చేశారు. ఐదు వేల మందికి బిర్యానీ ప్యాకెట్లు, పది వేల వాటర్ ప్యాకెట్లను సిద్ధం చేశారు. వాటిని ప్రత్యేక వాహనంలో విజయవాడకు తరలించారు. మండల వీఆర్వోలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆర్యవైశ్య సంఘం నేతలు, వీఆర్వోలు సిలార్ సాహెబ్, ప్రవీణ్, సోమశేఖర్, కందులపాటి శంకర్, సాల్మన్‌రాజు, మార్కేండేయులు, అదే విధంగా గుండుగొలను సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధి కోడూరి నరసింహమూర్తి ఆర్థిక సాయంతో 5వేల వాటర్ బాటిళ్లను సిద్ధం చేసి విజయవాడకు తరలించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కనమర్ల వెంకట సుబ్బయ్య, ఉపాధ్యక్షుడు సత్యనారాయణమూర్తి, కాకొల్లు శ్రీనివాసరావు, బొండాడ బుజ్జి, రాజా, కపలసాయి, సాంబశివరావు, పెదమళ్ల సతీష్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

4 వేల మందికి పులిహోర పంపిణీ

దెందులూరు: దెందులూరు మండల శ్రీరామదండు కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి విజయవాడ బాధితులకు పులిహోర, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. 4 వేల మందికి సరిపడా పులిహోరను దెందులూరు నర్సింగ్ కళాశాలలో 75 మంది విద్యార్థినులు ప్యాకింగ్ చేశారు. వాటర్ ప్యాకెట్లను కొనుగోలు చేసి రెండూ కలిపి మినీ లారీలో విజయవాడ పంపించామని రామదండు కమిటీ తెలిపింది.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక



నాగసుధ (పీఈటీ)



కారే పరమానందం

భీమడోలు: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు భీమడోలు- 4 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కారే పరమానందం ఎంపికయ్యారు. ఈనెల 5వ తేదీ గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని టీచర్స్ డే సందర్భంగా ఆయనను ఏలూరులో సన్మానించనున్నారు. 1996 డీఎస్సీలో ఎంపికైన కారే పరమానందం వృత్తిపట్ల అంకితభావంతో చేస్తూ ఎందరో విద్యార్థులకు దిశానిర్దేశం చేసి వారి భవిష్యత్తుకు చక్కని మార్గదర్శకాన్ని అందించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలైన గురుకుల పాఠశాలలు, నవోదయ పాఠశాలలకు ఎంపిక అయ్యేలా చక్కని తర్ఫీదును అందించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన కారే పరమానందంను వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఉంగుటూరు ఉపాధ్యాయులు

ఉంగుటూరు: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఉంగుటూరు మండలంలో ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. నారాయణపురం హైస్కూలు హెచ్‌ఎం షేక్ నాగూరు సాహెబ్‌కు గ్రేడు 2 విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికయ్యారు. కై కరం జెడ్పీ హైస్కూలు గుజ్జు నాగసుధ (పీఈటీ), నారాయణపురం హైస్కూలు ఉపాధ్యాయుడు గుళ్లపల్లి రామారావు(సోషల్), కె.వెంకటేశ్వరావు (ఎంపీపీ స్కూలు, కొత్తగూడెం) ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

ఉపాధ్యాయుల అవార్డు ప్రదానం వాయిదా

భీమడోలు: వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో ఈనెల 5వ తేదీ గురువారం భీమడోలులో నిర్వహించాల్సిన టీచర్స్ డే కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ఎంఈవో 1, 2 ఈదుపల్లి శ్రీనివాసరావు, అయినపర్తి భాస్కర్‌కుమార్ బుధవారం తెలిపారు. వచ్చే నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో మండల స్థాయిలో నిర్వహించాల్సిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని వాయిదా వేసామన్నారు. తర్వాత తేదీని ప్రకటిస్తామని వారు పేర్కొన్నారు. భీమడోలు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మానవత భవనంలో ఏడుగురు టీచర్లను సత్కరించనున్నారు. భీమడోలు ఇన్‌చార్జి హెచ్‌ఎం సుల్తానా ఆహ్మద్, నంబర్ 1 స్కూలు టీచర్ నూకతోటి జయశ్రీ, గుండుగొలను హెచ్‌ఎం గారపాటి కనక దుర్గ సునీత, పూళ్ల హెచ్‌ఎం పెనుగొండ భువనేశ్వరరావు, భీమడోలు మానస స్కూలు ప్రిన్సిపల్ యలమర్తి రవీంద్రకుమార్, సత్యేంద్ర ప్రిన్సిపల్ పోలిశెట్టి సత్యేంద్రలను సత్కరిస్తామని నిర్వాహకులు తెలిపారు.

నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు



గణపవరంలో సీనియర్ ఉపాధ్యాయులను సత్కరించిన సప్తనిధి బ్యాంకు సిబ్బంది

గణపవరం: ఉపాధ్యాయులు భావిసమాజ నిర్మాతలని పలువురు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గణపవరంలోని సీనియర్ ఉపాధ్యాయులను గణపవరంలోని సప్తనిధి బ్యాంకు ఆధ్వర్యంలో సన్మానించారు. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బ్యాంకు సీఈవో కొల్లి స్వామి నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని, వారిని ఉత్తమ పౌరులుగా, సమాజసేవకులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. బ్యాంకు మేనేజర్ రాఘవేంద్ర మాట్లాడుతూ తమ బ్యాంకు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావంతో పనిచేస్తుందన్నారు. ఈసందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు కేవీఎన్ మల్లేశ్వరరావు, కె.శర్మ, భూపతిరాజు సీతలను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈకార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయం వద్ద షెడ్డు నిర్మాణం



పూళ్లలోని వినాయక స్వామి ఆలయం వద్ద నిర్మించిన షెడ్డు

భీమడోలు: పూళ్ల లోని సంతమార్కెట్ వద్ద గల శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఎంఎంపురానికి చెందిన దాత పుప్పాల హరీష్ అందించిన రూ.1.50 లక్షలతో రేకుల షెడ్డును నిర్మించారు. ఈ షెడ్డును బుధవారం ఆయన ప్రారంభించారు. ఆలయం వద్ద ఎటువంటి షెడ్డు లేకపోవడంతో ఎండాకాలం, వర్షాకాలల్లో వచ్చే పలు పండుగల నేపథ్యంలో భక్తులు అక్కడ పూజలు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో స్పందించిన పుప్పాల హరీష్ తన గుడి ఆవరణలో షెడ్డును నిర్మించడంతో అక్కడ భక్తుల వెతలు తీరాయి. అనంతరం ఆలయంలో ఆయన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు గంధం లక్ష్మణ్, తోట పెదబాబు, సమయం చినబాబు, సుంకర ఆంజనేయులు పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో చైన్‌స్నాచింగ్

ఏలూరు టౌన్: ఏలూరు వన్‌టౌన్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు మోటారు సైకిల్‌పై వచ్చి మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్లారు. పడమరవీధికి చెందిన లక్ష్మీప్రసన్న అనే మహిళ తన కుమారుడ్ని స్కూల్లో దించి ఇంటికి వచ్చింది. గేటు తీస్తోన్న సమయంలో ఆకస్మికంగా మోటారు సైకిల్‌పై వచ్చిన దుండగులు ఆమె మెడలోని నాలుగు కాసుల బంగారు గొలుసును బలవంతంగా లాక్కెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కొల్లేరు, మొండుకోడులో వరద ఉధృతి



దెందులూరు సైఫన్, కొల్లేరు ప్రాంతాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ సుమతి

దెందులూరు: భారీ వర్షాలు, తుఫాను హెచ్చరికలతో గ్రామస్థాయి ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని దెందులూరు తహసీల్దార్ బి.సుమతి అన్నారు. బుధవారం పోతునూరులోని కొల్లేరు ప్రాంతాన్ని కొవ్వలిలోని మొండుకోడు వాగు, సత్యనారాయణపురం వద్ద జాతీయ రహదారి పక్కన ఉండే గుండేరు వాగు, దెందులూరు- సైఫన్ వద్ద గుండేరు వాగు ప్రవాహాన్ని తహసీల్దార్, ఆర్ఐ హేమమాలిని పరిశీలించారు. ఎటువంటి ప్రమాదం జరగకుండా దెందులూరు సైఫన్ వద్ద వీఆర్ఏలు, పోలీసు సిబ్బందిని నియమించారు. మండలంలోని నాలుగు ప్రాంతాల్లో భవిష్యత్ ఎటువంటి సంఘటనలు జరిగినా మండలాధికారులకు తెలియజేయాలని, ఇప్పటికే కంట్రోల్ రూమ్ నంబరును అందరికీ ఇచ్చామన్నారు.

జూదరుల అరెస్ట్

ఏలూరు టౌన్: స్థానిక ఏలూరు నూకాలమ్మగుడి సమీపంలోని ఒక ఇంట్లో నలుగురు మహిళలు, ఐదుగురు పురుషులు పేకాట ఆడుతున్నారనే సమాచారంతో టూటౌన్ పోలీసులు దాడి చేశారు. తొమ్మిది మంది వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.13080 స్వాధీనం చేసుకున్నారు.

వరద రక్షణ చర్యలపై డెమో

ఏలూరు టౌన్: తుఫాన్ గండాలను గట్టెక్కేందుకు, తీవ్రమైన వరదలు సంభవిస్తే ముందుస్తు రక్షణ చర్యలు చేపట్టా.. బాధితులను ఏ విధంగా కాపాడాలో స్టేట్ డిజాస్టర్ రెస్క్యూ ఫోర్స్ (ఎస్‌డీఆర్‌ఎఫ్) ఏలూరు తమ్మిలేరులో బుధవారం డెమో చేశారు. వరద ప్రవాహంలో ఎవరైనా చిక్కుకుంటే ప్రజల ప్రాణాలకు అపాయం లేకుండా రక్షించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలో ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప శివకిషోర్ ఆధ్వర్యంలో ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ముందుస్తు చర్యల ట్రయల్ నిర్వహించాయి. రోబో లైఫ్ బోటు వినియోగిస్తూ వరద ప్రవాహం నుంచి ఏలా రక్షిస్తారో చూపించారు. కార్యక్రమంలో టూటౌన్ సీఐ వైవీ రమణ, నగర ట్రాఫిక్ సీఐ కె.శ్రీనివాసరావు, వన్‌టౌన్ సీఐ జి.సత్యనారాయణ, త్రీటౌన్ సీఐ కోటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

చేలను వదలని వరద



కోటేశ్వరదుర్గాపురం వద్ద గట్టుపై రైతులు వేసిన ఇసుక మూటలు



మల్కాపురంలో తాచుపాము శిల డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న ఎంపీఓ జీవనసంధ్య

ఏలూరు రూరల్ : ఏలూరు రూరల్ గ్రామాల్లో పంటచేలకు వరద ముంపు తప్పలేదు. బుధవారం సైతం తమ్మిలేరు నుంచి కొల్లేరుకు వరదనీరు ప్రవాహం కొనసాగడంతో చేల పక్క నుంచి వరదనీరు ప్రవహిస్తోంది. కొల్లేరులో నీరు వెనక్కి తన్ని చేలను మరింత ముంచేస్తోంది. మండలంలో రైతులు 6,500 ఎకరాల్లో వరి సాగు చేస్తున్న సంగతి తెలిసిందే. నేటికీ కోటేశ్వరదుర్గాపురం, చాటపర్రు, లింగారావుగూడెం, మాదేపల్లి, జాలిపూడి శివారున సుమారు 500 ఎకరాల వరి చేలల్లో మురుగు నీరు కిందకు పారడం లేదు. సోమ, మంగళవారాల్లో రెవెన్యూ అధికారులు మురుగునీరు అడ్డంకిగా ఉన్న తూరలు, గట్లు తొలిగించినప్పటికీ చేలల్లో మురుగు వేగంగా కిందకు పారడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికి రెండుసార్లు చేలను వరదనీరు ముంచిందని తెలిపారు. మూడోసారి చేలల్లో వరదనీరు చేరి ఐదు రోజులైందని అన్నారు. నారుకు తెగళ్ల పట్టి చచ్చిపోతుందని, ఇప్పటికే ఎకరానికి సుమారు 8 వేల వరకు పెట్టుబడి పెట్టామని రైతులు వాపోయారు. ఎగువ ప్రాంతాల్లో ఉన్న మరి కొందరు రైతులు ఇసుక బస్తాలతో గట్లు పటిష్టపరుస్తున్నారు.

గణపవరం ఎస్సైగా మణికుమార్



ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తున్న మణికుమార్

గణపవరం: గణపవరం ఎస్సైగా మణికుమార్ బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈయన చేబ్రోలు ఎస్సైగా పనిచేస్తూ గణపవరం స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకూ ఇక్కడ ఎస్సైగా పనిచేసిన వి.వెంకటేశ్వరరావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు. గణపవరంలో తీవ్రంగా ఉన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, మండలంలో పేకాట, కోడిపందేలు వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

భీమడోలు: పర్యావరణ పరిరక్షణకు సమష్టి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. పోలసానిపల్లిలో దూడి సత్యనారాయణ జ్ఞాపకార్థం బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సర్పంచ్ షేక్ రహీమాబేగం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రాణకోటికి మొక్కలే జీవనాధారమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలని కోరారు. పోలసానిపల్లి -1 పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని చిన్నారులకు మంచినీటి బాటిళ్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కో కన్వీనర్ రామిశెట్టి గంగాధరరావు, పెద్దలు పాల్గొన్నారు.

సవరణ

నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Patamata Branch, VJA వారి సంబంధించి పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా....

పశ్చిమ గోదావరి జిల్లా, పెదపాడు మం., వట్లూరు గ్రామ కాపురస్తులు కందుల వెంకట మోహన మురళీ శ్రీనివాసరాజు గారి భార్య కందుల శ్రీదేవి గార్లకు చెందిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులను విక్రయ దస్తావేజు నెం.1177/2023 (యస్.ఆర్.ఓ., ఏలూరు) మరియు నెం.1928/2017 (యస్.ఆర్.ఓ., వట్లూరు) ద్వారా పొందిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులను నా క్లయింటుకు మార్టుగేజ్ చేసుకొని కందుల శ్రీదేవి గారి భర్త గారైన కందుల వెంకట మోహన మురళీ శ్రీనివాస రాజు పేరు మీద లోన్ పొందనున్నారు. ... Regd. Post with Ack Due ద్వారా తెలియజేయగలరు. ...

షెడ్యూల్ 1&2 ఆస్తులు: పశ్చిమ గోదావరి జిల్లా, మరియు ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, వట్లూరు సబ్.డి. ... ఆర్.యస్.నెం. 520/8, ... డోరు నెం. 11-127కు దాఖలా ... 219.35 ... ఆర్.సర్వే నెం. 258/2, ... నెం. 68/2015/ఆర్, ... నెం. 258/2, ... నెం. 163కు దాఖలా ... 165.0 ... ప్లాటు నెం. 162 దాఖలా స్థలం; ... ప్లాటు నెం. 179 దాఖలా స్థలం; ఉత్తరం: 3వ ప్రతి, ... ప్లాటు నెం. 164 దాఖలా స్థలం.

ది. 22-08-2024వారు సాక్షి దినపత్రికలో ప్రచురించిన దస్తావేజు నెం. 1313/2017కు సవరణగా దస్తావేజు నెం. 1928/2017గా చదువుకొనవలెనిందిగా తెలియజేయడమైనది.

ఇట్లు

T.V.N. VASUDEVA RAO, Advocate
Gudivadavari St., Vijayawada. ✆ 9849431432

గురుపూజోత్సవ శుభాకాంక్షలు
సమాజంలో ఉన్న అన్ని వృత్తులకు మూలం ఉపాధ్యాయ వృత్తి, గురువులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు
Ln. శీతాల సత్యనారాయణ M.S.W., M.A., M.Ed
గౌరవాధ్యక్షులు - U.T.F. ఉంగుటూరు మండల శాఖ
పూర్వ అధ్యక్షులు చేబ్రోలు లయన్స్ క్లబ్, మానవత

గురుపూజోత్సవ శుభాకాంక్షలు
ఎగిరే గాలి పటం విద్యార్థి అయితే ఆధారమైన దారం గురువు.
మా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు వృత్తినే దైవంగా భావించే గురువులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు
పూర్వ అధ్యక్షులు: ఏలూరు జిల్లా
APPUSMA
స్థాపితం : 1991
ఉషోదయ హైస్కూల్
సెల్ : 94406 54800
నారాయణపురం, ఉంగుటూరు మండలం

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
దెందులూరు, ఉంగుటూరు
✆ 99122 20559
✆ 90102 23729
Office mail : tpgadvt@gmail.com

సాక్షి క్లాసిఫైడ్స్

Services

■ఫింగో ఎంటర్‌ప్రైజెస్ అన్ని రకాల వ్యాపార ప్రాజెక్టులను అందిస్తుంది వ్యక్తిగత, వ్యవసాయ, విద్య DMA స్వాగతం, జీతం+కమీషన్, ✆ 9266809540. [T-278]

BUSINESS OFFER

■ద్వారకాఎంటర్‌ప్రైజెస్(పేపర్‌ప్లేట్స్) & LED మిషన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710 [G-2157]

Wanted

■ ఏలూరులో మెడికల్ కేర్‌లో ANM లు PRO లు మరియు ఫీల్డ్ వర్క్‌కి స్టాఫ్ కావలెను. స్త్రీలకు వసతి భోజన సదుపాయం కలదు. సంప్రదించండి : 94919 62196. [P-749612]

■ అకౌంటెంట్ కావలెను. (పురుషుడు) విద్యార్హత డిగ్రీ (Tally, M.S.Office) (Tally - కంపల్సరీ) 2సం॥ అనుభవం. తణుకు పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర॥ 98495 62666. [P-779481]

■ కన్సల్టెన్సీ కాదుVIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు, ఫ్రీ రూమ్+భోజనం.HYD. 8317512135. [HA-98358]

■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు ఇంటి / వంట పనికి వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం .జీతం 20K.ఫోన్: 8977639662, 8977639663 [H-796273]

■ Wanted Male and Female work for MNC company Qul:10th to degree, Sal: 15k to 25k. cont: 9030612463 (work from home facility is available) [G-9026]

■E. Kart నందు Urgent గా స్త్రీ/పు॥ కావలెను. Inter, Any Degree. Salary: 14500/- Online are Available. Cell: 9014547408, 9666275640. [W-1239963]

గమనిక
సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.